
# ఎవరెన్ని కుయుక్తులు పన్నినా ఎగిరేది గులాబీ జెండానే






- బీజేపీ కుట్రలు సాగవు: మంత్రి పువ్వాడ
- కాంగ్రెస్ పరిస్థితి చచ్చిన పాములా తయారైంది
- సీఎం కేసీఆర్ తోనే ఉద్యమకారులకు గుర్తింపు
- మునుగోడు మంత్రి పువ్వాడ ఇంటింట ప్రచారం
- పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన మంత్రి
- కేసీఆర్ సభను విజయవంతం చేయాలని పిలుపు



**(ఖమ్మం ప్రతినిధి -విజయంన్యూస్):** ఎవరెన్నీ కుయుక్తులు పన్నినా మునుగోడు ఉప ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానే అని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం మునుగోడు మండలం కొరటికల్ గ్రామంలో తెరాస పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో మంత్రి సమావేశమయ్యారు. అనం తరం ఇంటింటా ప్రచారం, ఉద్యమకారులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈనెల 30న జరగనున్న సీఎం కేసిఆర్ మునుగోడు బహిరంగ సభను విజయవంతం చేయాలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మునుగోడులో ప్రజల్లోకి వెళ్లి వివరించాలని సూచించారు. ఎన్నికల్లో విజయం సాధించడానికి అను రించాల్సిన వ్యూహాలపై వారితో మంత్రి చర్చించారు. ఎక్కడా లేని విధంగా దేశమంతా తమకూ కావాలనే విధంగా సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు గడప గడపకూ అందుతున్నాయన్నారు. ఈ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. విపక్షాల కుట్రలు, అసత్య ప్రచారాలను బలంగా తిప్పికొట్టాలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చెప్పారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో ముందువరుసలో నిలబడి కొట్లాడిన ఉద్యమకారులకు సీఎం కేసీఆర్ సముచిత గౌరవాన్ని ఇచ్చారని మంత్రి అన్నారు. ఎనిమిదేండ్లలోనే ఎనలేని ప్రగతి, అనేక సంక్షేమ పథకాలతో సీఎం కేసీఆర్ దేశానికి మార్గ దర్శిగా నిలిచారని, మన పథకాలవైపు ఇతర రాష్ట్రాల ప్రజలు ఆశగా చూస్తున్నారని తెలిపారు. అటువంటి పథకాలు ఎందుకు అమలు చేయరని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో మోదీని అక్కడి ప్రజలు నిలదీస్తున్నారని, దేశంలో తలెత్తుకుని తిరిగే పరిస్థితులు లేకనే మోదీ, అమిత్‌షా తెలంగాణపై విషం చిమ్ము








తున్నారని పేర్కొన్నారు. రాజగోపాల్‌రెడ్డి అనే దొంగను అడ్డం పెట్టుకొని కుట్రలకు తెరలేపారని సీఎం కేసీఆర్ ముందు బీజేపీ కుప్పిగంతులు సాగవని అన్నారు. దేవుళ్ల పేరిట యువతను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నా బీజేపీ నేతల బండారం బట్టబయలు కావడంతో వారు ఆ పార్టీకి దూర మవుతున్నారని చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 70 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్న సర్కారు తమదని స్పష్టం చేశారు. ఆసరా పింఛన్లతో వృద్ధుల్లో భరోసా లభిం చిందన్నారు. తెలంగాణ వచ్చాక కరువు అనేదే లేదని అన్నం పెట్టే ప్రభుత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోవద్దని కోరారు. మరోమారు మునుగోడు ప్రజలను మోసం చేసేందుకు బీజేపీ రూపంలో వస్తున్నాడని, ఇక్కడి ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇప్పటికే మునుగోడులో రాజగోపాల్‌రెడ్డి ప్రచారం నిర్వహిస్తున్న గ్రామాల్లో అడుగడుగునా అడ్డుకుంటున్నారన్నారు. పలు చోట్ల ప్రజలు నిలదీస్తుండటంతో సమాధానం చెప్పలేక పారిపోతున్న సంఘటనలు చూస్తున్నామన్నారు. ఇక కాంగ్రెస్ పరిస్థితి చచ్చిన పాములా తయారైందని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు.

## పెద్దకొండూరు గ్రామంలో ఉపఎన్నికల ప్రచారంలో
# కల్లూరు మండల నాయకులు

**కల్లూరు అక్టోబర్ 28 (విజయం న్యూస్):** సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీర య్య మునుగోడు ఉపఎన్నికల్లో ఇన్చార్జిగా ఉన్న పెద్దకొండూరు, మసీదు గూడెం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ఆదేశ అను సారంతో ఆయా గ్రామాలలో ఇంటింటా తిరిగి టిఆర్ఎస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ఓటువేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ ఓటర్లను అభ్యర్థిం చారు.కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు,జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి ఇస్మాయిల్, కల్లూరు సొసైటీ చైర్మన్ బోబోలు లక్ష్మణరావు,కల్లూరు మండల టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసా ద్,కల్లూరు మండలం యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, సర్పంచులు నందిగం ప్రసాద్,తడికమళ్ళ సామేలు, బానోత్ మనీ, రాందాస్,నాయకులు రాచమల్ల నాగేశ్వరరావు,చెన్నూరు సొసైటీ డైరెక్టర్ దేవరపల్లి భాస్కరరావు,మండల రైతు అధ్యక్షులు కర్నాటి జయబాబురెడ్డి, మేకల మల్లారెడ్డి,ఖమ్మంపాటి లక్ష్మణరావు,బలుసుపాటి జగ్గయ్య,చంద్రం, పోనుగుమాటి శ్రీనివాసరావు,సతీష్, జానపా టి రామారావు,నినాదం న్యూస్ ప్రతినిధి రోజ్ వేణు,సోషల్ మీడియా ప్రతినిధులు సిహెచ్ కిరణ్, అంజి, కృష్ణ,ఫైనాన్స్ వ్యాపారి బొల్లెపోగు రవి తదితరులు పాల్గొన్నారు.



# బూర నర్సయ్య కలిసిన కేసగానీ శ్రీనివాస్ గౌడ్

**బూర్గంపహాడ్, అక్టోబర్ 28, (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం, మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్లో మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్ నివాసంలో బూర్గంపహాడ్ మండలం సారపాక కు చెందిన బిజెపి ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి కేసగానీ శ్రీనివాస్ గౌడ్ బడుగు బలహీనవర్గాల ముద్దుబిడ్డ బూర నర్సయ్య గౌడ్ ను వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించారు.



ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నర్సగౌడ్, బీజేపీ గీత కార్మిక సెల్ కో కన్వీనర్ రాగుల కిరణ్ కుమార్ గౌడ్, ఖమ్మం జిల్లా మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు మంద రామారావు గౌడ్ తదితరులు సత్కార కార్యక్రమంలో పాల్గొన్నారు.





# ‘ఉపొంగు’లేటి అభిమానం

- ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా శీనన్న జన్మదిన వేడుకలు
- రక్తదానం... అన్నదానం... పండ్లు బ్రెడ్లు పంపిణీ
- బైక్ ర్యాలీలు... హెల్త్ క్యాంపులు... శీనన్న పేరుతో ప్రత్యేక పూజలు
- అభిమానం చాటుకున్న ముదిగొండ వాసి
- శీనన్న పేరుతో కోటి శీనన్న పుస్తకం రచన

**(ఖమ్మం ప్రతినిధి -విజయంన్యూస్):** అభిమానం ఉప్పొంగింది... పొంగులేటి నామస్మరణతో ఊళ్లన్నీ వేడుక చేసుకున్నాయి... రక్తదానం... అన్నదానం... పండ్లు బ్రెడ్లు పంపిణీ... బైక్ ర్యాలీలు... హెల్త్ క్యాంపులు... ప్రత్యేక పూజలు... ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవాన్ని అభిమానులు శుక్రవారం పండుగలా నిర్వహించారు. పుట్టినరోజును పురస్కరించుకుని నగరంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పొంగులేటి అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు సైతం కేక్ లు తీసుకుని క్యాంపు కార్యాలయానికి వచ్చారు. ప్రజానేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయా సంఘాలు, సంస్థల బాధ్యులు కేకు కట్ చేశారు. ముదిగొండ వల్లాపురం గ్రామానికి చెందిన రెడ్డి మళ్ల ప్రభాకర్ రెడ్డి , నాగేంద్రమ్మ దంపతులు శీనన్న పేరుతో శీనన్న కోటి రాశారు. ఈ సందర్భంగా ఆ పుస్తకాలను ప్రదర్శించారు. ఖమ్మం నగరంలోని 27వ డివిజన్ లో కార్పొరేటర్ దొడ్డా నగేష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. నగరంలోని పలు డివిజన్లలో కేక్ కటింగ్ లతో పాటు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఖమ్మం రూరల్ మండలంలో జరిగిన శీనన్న జన్మదిన వేడుకల్లో తెరాస రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య లు అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఏన్కూరులోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.



వంద బైక్ లతో ర్యాలీ, తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. మధిరలో భారీ కేక్ కట్ చేసి రక్తదానం, కొత్తగూడెంలో పలు సంఘాల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ లను, అన్నదాన కార్యక్రమాలను జరిపారు. సత్తుపల్లి ఎంఆర్ గార్డెన్స్ లో మట్టా దయానంద్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. హెల్త్ క్యాంపు నిర్వహించి ఉచితంగా పరీక్షలను నిర్వహించారు. తిరుమలాయపాలెంలో చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. పాల్వంచ పెద్దమ్మతల్లి ఆలయంలో వూకంటి గోపాలరావు దంపతులు శీనన్న జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కారేపల్లిలో బస్టాండ్ సెంటర్ లో కేక్ కటింగ్ నిర్వహించి స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేపట్టారు. వీటితో పాటు ఇంకా అనేక



ప్రాంతాల్లో పొంగులేటి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్‌లను కలిసిన పొంగులేటి**

**హైదరాబాద్:** తెరాస రాష్ట్ర మంత్రులు హరీష్ రావు, కేటీఆర్‌లను ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మంత్రులు హరీష్ రావు, కేటీఆర్లు శీనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పూల మొక్కను అందజేశారు.






# ఖేలో కబడ్డీ...!

- రాష్ట్రస్థాయి పోటీలను ప్రారంభించిన డీవైఎస్ వో పరంధామిరెడ్డి
- ముఖ్య అతిథులుగా నగర పుర ప్రముఖుల హాజరు
- పొంగులేటి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ
- మాజీ ఎంపీ శ్రీనివాసరెడ్డి జన్మదిన సందర్భంగా పోటీలు
- పురుషులు, మహిళల విభాగంలో డే అండ్ నైట్ కొనసాగనున్న కబడ్డీ

**ఖమ్మం:** మాజీ ఎంపీ పొంగులేటి శీనన్న జన్మదిన సందర్భంగా పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ శ్రీకారం చుట్టిన కబడ్డీ పోటీలు శుక్రవారం షురూవైయ్యాయి. పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్రస్థాయి పురుషుల, మహిళల కబడ్డీ ఛాంపియన్స్ షిప్ ట్రోఫీ పేరుతో నిర్వహిస్తున్న ఈ పోటీలను జెండాను ఎగురవేసి డీవైఎస్ వో పరంధామి రెడ్డి ప్రారంభించారు. మూడు రోజుల పాటు ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగే ఈ కబడ్డీ పోటీలకు తెలంగాణలోని పలు జిల్లాలకు చెందిన పురుషులు, మహిళా క్రీడాకారులు తమ ప్రతిభా నైపుణ్యాన్ని ప్రదర్శించుకునేందుకు సిద్ధమయ్యారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, తెరాస రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, వైరా మున్సిపల్ ఛైర్మన్ సూతకాని జైపాల్, ప్రముఖ వైద్యులు డాక్టర్ వై. ప్రసాద్, ఎంపీపీ గోసుమధు, కార్పొరేటర్లు మలీదు జగన్, దొడ్డా నగేష్, చావా నారాయణ, మిక్కిలినేని నరేందర్, రామ సహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, గుమ్మా రోశయ్య, కొంగర జ్యోతిర్మయి, కీసరా పద్మజారెడ్డి, శ్రీకళా రెడ్డి, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. క్రిష్టాఫర్ బాబు, నగర ప్రముఖులు పలువురు పాల్గొన్నారు.

**-మార్చ్ ఫాస్ట్... కేక్ కటింగ్....**

తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ వారి అనుమతితో సాగుతున్న ఈ పోటీల ప్రారంభానికి ముందు ఆనవాయితీ గా మార్చ్ ఫాస్ట్ ను నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి హాజరై పురుషుల, మహిళా క్రీడాకారులు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి మార్చ్ ఫాస్ట్ లో పాల్గొన్నారు. అనంతరం పొంగులేటి జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్ ను బాణాసంచాల వెలుగుల మధ్య పోటీల ప్రారంభానికి ముఖ్య అతిథులుగా హాజరైన నగర పుర ప్రముఖులు కట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో వక్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

**- రూ. లక్ష నగదు బహుమతి**

ఈ పోటీల్లో విజేతలుగా నిలిచే పురుషల, మహిళల జట్లకు మొదటి విజేతకు ట్రోఫీతో పాటు రూ. లక్ష ను అందజేయనున్నారు. తర్వాత ఏడు స్థానాల్లో నిలిచిన వారికి కూడా నగదు బహుమతులను అందచేస్తారు.

**- పూల్స్ వారీగా మ్యాచ్ నిర్వహణ.... .**

పురుషుల, మహిళల విభాగాల వారీగా జరిగే ఈ పోటీలను పూల్స్ వారీగా నిర్వహిస్తున్నారు. పురుషుల జట్లు 10, మహిళల జట్లు 10 ఈ టోర్నమెంటులో పాల్గొంటున్నాయి. పురుషుల విభాగంలో పూల్ ఏ లో మహబూబ్ నగర్, మెదక్ జట్లు ఉన్నాయి. మహిళల విభాగంలో పూల్ ఏ లో నల్గొండ, మేడ్చల్, వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, పూల్ బీ లో సూర్యపేట, రంగారెడ్డి, ఖమ్మం, సిద్దిపేట, హైదరాబాద్ జట్లు ఉన్నాయి.

**- ఛీర్ గర్ల్స్ సందడి...**

పోటీలను వీక్షకులు ఆసక్తిగా తిలకించేందుకు ఛీర్ గర్ల్స్ ను ఆహ్వానించారు. పోటీలు జరుగుతున్న సమయంలో ఈ ఛీర్ గర్ల్స్ తమ ప్రదర్శనలతో వీక్షకులను కనువిందు చేస్తున్నారు. మ్యాట్ ల పై జరిగే ఈ కబడ్డీ పోటీలు డే అండ్ నైట్ కొనసాగుతున్నాయి.











## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

**బూర్గంపహాడ్, అక్టోబర్ 28(విజయం న్యూస్):** మాజీ ఎంపీ తెరాస రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండల వ్యాప్తంగా శుక్రవారం ఆయన పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పొంగులేటి అభిమానులు తెరాస నాయకులు,కార్యకర్తలు మండల కేంద్రంలో వారికి కేక్ కట్ చేసి అనంతరం మండలంలో పలుచోట్ల మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.సారపాకలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అనంతరం అంజనాపురం గ్రామంలో భారీ జన సందోహం మధ్య శీనన్న పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరెడ్డి , గుజ్జు క్రాంతిరెడ్డి , ప్రభాకర్ యాదవ్,వి.వి.బి.చారి , మొరంపల్లి బంజరు ఉప సర్పంచ్ కైపు లక్ష్మినారాయణరెడ్డి,సొసైటీ వైస్ చైర్మన్ ఆవుల నాగిరెడ్డి, మారం శ్రీనివాసరెడ్డి, గాయకుడు నల్లమోతు సురేష్, పుట్టి వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ బాతులా రామకొండరెడ్డి,మాజీ ఎంపిటిసి జక్కం సర్వేశ్వరావు. తదితరులు పాల్గొన్నారు .

## వేతనాల చెల్లింపులో జాప్యం తగదు...

**మణుగూరు రూరల్ అక్టోబర్ 28(విజయం న్యూస్):** వేతనాల చెల్లింపులో జాప్యాన్ని నిరసిస్తూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరైన ఏరియా హాస్పిటల్ వార్డ్ బాయ్‌లు. సెప్టెంబర్ నెల జీతాలు అక్టోబర్ 28వ తారీకు నాటికి కూడా చెల్లింపులో జాప్యాన్ని నిరసిస్తూ ఐ ఎఫ్




టి యు ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ పొరుగు సేవల వార్డు బాయ్ లు శుక్రవారం నాడు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంటాక్ట్ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షులు ఏ మంగీలాల్ మాట్లాడారు. ప్రతినెల 7వ తేదీలోగా జీతాలు చెల్లించాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఎక్కువమంది కాంట్రాక్టర్లు ఖాతరు చేయక పోవడం బాధాకరమన్నారు. నెల రోజులు గడిచిన జీతాలు చెల్లించకపోతే కాంటాక్ట్ కార్మికులు తమ కుటుంబాలు ఎలా పోషించుకోవాలని ఆయన కాంట్రాక్టర్ ను ప్రశ్నించారు. సింగరేణి అధికారులు ఫోన్ చేసిన కాంట్రాక్టర్ స్పందించకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ స్పందించి జీతాలు చెల్లించాలని లేని ఎడల ఆందోళన తప్పదని ఆయన తెలిపారు. ఈ కాంట్రాక్టర్ తో పాటు ఇంకా ఏరియాలో కొంతమంది కాంటాక్టర్లు, కాంట్రాక్ట్ కార్మికులకు ఇంకా జీతాలు చెల్లించలేదని యాజమాన్యం స్పందించి జీతాలు చెల్లించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొరుగు సేవల వార్డ్ బాయ్ లు ఆర్ విద్యాసాగర్ ,అన్నం దాసు శంకర్, రాము ,జె వేణు, జి సురేందర్ ,జి మనోజ్ కుమార్, కే శ్రీకాంత్ ,సాయి కుమార్ ,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై శ్రద్ధ వహించి పరీక్షలు చేయించుకోవాలి

- మేకల మల్లి బాబు యాదవ్

**కామేపల్లి అక్టోబర్ 28 (విజయం న్యూస్):** ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించి పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకోవాల్సిందిగా కామేపల్లి మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ అన్నారు.


గుంటుపల్లి హరి కార్తీక్ జ్ఞాపకార్థం శుక్రవారం పండితాపురం గ్రామంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ వారిచేత ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేకల మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ప్రతి మనిషికి చదువు



ఆరోగ్యం చాలా అవసరమని, ఆరోగ్యం ఉంటే చదవగలమని, చదువు ఉంటే ఆరోగ్యం పై అవగాహన ఉంటుందని, పీల్చేగాలి, తినే తిండి,త్రాగే నీరు కలుషితంగా ఉన్న ఈ రోజుల్లో ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని, పాతకాలంలో 70 ఏళ్ళు వచ్చేదాకా ఎలాంటి జబ్బులు లేకుండా ఆరోగ్యంగా ఉండేవాళ్ళని, కానీ ఈ రోజుల్లో చిన్న వయసులోనే జబ్బులు రావడం దురదృష్టకరమని, వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ వారి సిబ్బంది, సర్పంచ్ మూడు దుర్గా జ్యోతి, టిఆర్ఎస్ నాయకులు గుంటుపల్లి వెంకట్రావు, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య, నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, మచ్చ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, వార్డ్ మెంబర్ లక్ష్మానాయక్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన దశరథ్ నాయక్

**తల్లాడ అక్టోబర్ 28 విజయం న్యూస్:** కల్లూరు మండల కేంద్రంలో చంధ్యా తండా గ్రామం నందు గుగులోతు రవి నాయక్ రమాబాయి కుమారులైన గుగులోతు పవన్ కుమార్ నాయక్ గుగులోతు శరత్ కుమార్ నాయక్ పంచ కట్టుడు వేడుకకు లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్



తన కుటుంబం హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భూక్యా వాలియా నాయక్ లక్ష్మీబాయి,అనిత బాయి,ఝాన్సీ భాయి రమాబాయి,బుల్లి బాయి,తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు

**ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్డు పండ్లు పాలు పంపిణీ...**

**మణుగూరు అక్టోబర్ 28 (విజయం న్యూస్):** తెరాస రాష్ట్ర నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తూ ఆ పదవస్తే అన్నా అని పిలిస్తే వచ్చే నాయకుడు ఖమ్మం మాజీ ఎంపీ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనన్న జన్మదిన వేడుకలు గురువారం పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ... ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా ఒక పెద్ద అన్నగా తండ్రిగా చేయి అందిస్తూ నేనున్నాను మీకు అని ఏజెన్సీ ప్రాంత ప్రజలను కూడా ఆదుకుంటూ అనునిత్యం ప్రజా శ్రేయస్సు కోరే జన నాయకుడికి రాబోయే రోజుల్లో ఎన్నో మంచి పదవులు చేకూరాలని కోరుకుంటున్నాను అని అన్నారు. అనంతరం పాయం నివాసం నుంచి భారీ బైక్ ర్యాలీతో గాయత్రి మాత టెంపుల్‌కు వెళ్లి, పొంగులేటి శీనన్న పేరుతో పూజ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అనంతరం అక్కడ నుండి బయలుదేరి హనుమాన్ టెంపుల్ సంతోష్ నగర్, బంగ్లా ఏరియా, ముత్యాలమ్మ నగర్, జూజ కాలనీ మల్లారం, బాంబే కాలనీ, ఎన్టీఆర్ నగర్, కూనవరం, మీదుగా పాయం నివాసానికి చేరుకున్నారు, పాయం నివాసంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకుని పొంగులేటి శీనన్న జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు, అనంతరం పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకల సందర్భంగా వంద పడకల ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేసినారు.



తదుపరి మండలంలో ఉడతాని గుంపు సమయంలో అమ్మానాన్న వృద్ధాశ్రమాన్ని సందర్శించి అక్కడ ఉన్న వృద్ధులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, పాయం వెంకటేశ్వర్లు తో, మణుగూరు మండలం వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వరరావు (నిజతుశీ), తొగ్గుడెం ఉపసర్పంచ్ వీరంకి వెంకట్రావు గౌడ్, ముత్యాలమ్మ నగర్ ఉపసర్పంచ్ తరుణ్ రెడ్డి, కూనవరం ఉప సర్పంచ్ ఎస్.కె బాజీ, విప్పల సింగారం ఉప సర్పంచ్ గోరంట్ల కనకయ్య, వార్డ్ మెంబర్ బర్ల శ్వతన్, నాయకులు, TV సుబ్బారెడ్డి,నిట్ట జీవరత్నం,పల్లపు తిరుమలేష్, SV రెడ్డి, మాదాడి రాజేష్,బల్లెం సురేష్,కటుకూరి శ్రీనివాసరావు, తమ్మిశెట్టి సాంబ,బర్ల శ్వేతన్ హరికృష్ణ హరి శంకర్,జర్పుల జగన్, గుడికందుల రాజేంద్రప్రసాద్,పచ్చిపల శ్రీను, RK రాము,గోవింద శ్రీను,మట్టపల్లి సతీష్, SK మైబుబ్ పాషా, చింతల కృష్ణ, సుర రాజు, కొలపిన్ని మనస,పాల్వంచ సుజాత,రజిత, శ్యామల,మంగ,మంగమ్మ, పోనగంటి రవి,అశోక్ రెడ్డి,తిరుపతి రెడ్డి,గుండగాని నగేష్,గుండగాని లక్ష్మీ నర్సు, కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.





## జన హృదయ నేతకు జన్మదిన వేడుకలు...

- ఎంపీటీసీ కమటం నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు..
- మొక్కను నాటిన పొంగులేటి అభిమానులు..
- మొండికుంటలో మోటారు సైకిళ్ళ ర్యాలీ..

**మణుగూరు /అశ్వాపురం 28 (విజయం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీరాష్ట్రనాయుకులు,ఖమ్మం పార్లమెంట్ మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడు కలను శుక్రవారం మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో ఎంపీటీసీ కమటం నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు...తొలుత కేక్ కట్ చేసి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం మొండి కుంటలో జై తెలంగాణ జై పొంగులేటి పొంగులేటి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసుకుంటూ బైక్ ర్యాలీని కొనసాగించారు..ఈ సందర్భంగా ఎంపీటీసీ కమటం నరేష్ మాట్లాడుతూ..పొంగులేటి శ్రీనివాసరెడ్డి బిఆర్ఎస్ పార్టీలో మకుటం లేని మహా నాయకుడిగా ఎదుగుతున్నారని ఆయన ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న ఓదార్పు యాత్రల ద్వారా సహాయ సహకారాలు అందిస్తూ.. ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నాడని అన్నారు. కార్యక్రమంలో భాగంగా పుట్టినరోజును పురస్కరించుకుని పంచాయతీ లోని ప్రాథమిక ఉప-కేంద్రంలో పొంగులేటి అభిమానులు మొక్కలను నాటారు...ఈ కార్యక్రమంలో నెల్లిపాక పి ఏ సిఎస్ అధ్యక్షులు తుక్కాని మధుసూదన్ రెడ్డి,మాజీ చైర్మన్ కందిమళ్ళ రామిరెడ్డి,మాజీ సర్పంచ్ పులసాని రామిరెడ్డి,నాయుకులు వీరమాచినేని రాజా,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, బూరెడ్డి వెంకట్ రెడ్డి,చుంచు ఏకాంబరం, ప్రతాప్ రెడ్డి,కుంటా మధు,చిట్యాల సత్యం,చెన్నూరి వీరభద్రం,చావా జగదీష్,జెట్టి సాంబయ్య,రణబోతుల రామిరెడ్డి,కొమరం శ్రీను,సంగు మహేష్,శివ,బద్దం గోవర్ధన్ రెడ్డి,పాటి ప్రదీప్ రెడ్డి,మహిళలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

**మణుగూరు అక్టోబర్ 28,(విజయం న్యూస్):** విద్యార్థులు చదువుకునే రోజుల్లోనే మంచి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానికోసం కృషి చేయాలని, లక్ష్యం సాధించడం కోసం ఎన్ని కష్టాలనైనా ఆనందంగా అనుభవించిననాడే మంచి ఫలితాలు సాధించగలుగుతారని దానికి తానే ఆదర్శమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఎఫ్ఓ లక్ష్మణ్ రంజిత్ నాయక్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు నందు ఏర్పాటుచేసిన ఫ్రెషర్స్ డే సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సంద ర్భంగా తాను జీవితంలో ఎదుర్కొన్న అనేక ఇబ్బందులను తన లక్ష్యానికి అనుగుణంగా సాధించిన విజయాన్ని విద్యార్థులకు స్ఫూర్తిదా యకంగా





తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న మణుగూరు డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (డిఎస్పీ) రాఘవేంద్రరావు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంలోనే మంచి అలవాట్లు ఏర్పాటు చేసుకోవాలని క్రమశిక్షణ కలిగిన జీవన విధానంతో ద్వారానే లక్ష్యాలు సాధించగలమని అందుకు విద్యార్థులు క్రమశిక్షణతో కలిగిన విద్యను అభ్యసించాలని కోరారు. నేటి విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనై తమ జీవితాన్ని నాశనం చేసుకుంటు న్నారని అటువంటి వాటి జోలికి వెళ్లకుండా ఉన్నత స్థానానికి చేరుకునే వరకు కష్టపడి చదవాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క సహకారంతో కళాశాల నిరంతరం అభివృద్ధి చెందుతుందని ఇటువంటి ఉన్నతమైన విద్యార్థుల సమ్మేళనమే ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆర్టీసీ డిపో మేనేజరు డి శ్రీనివాస్ రావు గారు మరియు అధ్యాపకులు అనిల్ కుమార్, డాక్టర్ అనురాధ, మహ్మద్ కరీం, డాక్టర్ రమేష్ బాబు, జి రామ్ తిరుపతి, పి. భాస్కరరావు, సాంబ మూర్తి, అశోక్, నాగిరెడ్డి, జబ్బార్ , సతీష్, శిరీష , బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విప్ రేగా ఆదేశాలతో అనునిత్యం ప్రజలకు కొరకు కార్యక్రమం...

**బూర్గంపహాడ్ అక్టోబర్ 28 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం లో 4వ రోజు అనునిత్యం ప్రజలకు కొరకు కార్యక్రమంలో భాగంగా రేగా



కాంతారావు ఆదేశాల మేరకు సారపాక గ్రామ పంచాయతీ పరిధిలోని గాంధీనగర్, పుల్లయ్య క్యాంపు, పాలకేంద్రం, ఏరియాలలో జడ్పిటిసి విస్తృతంగా పర్యటించారు. ఉదయం 6 గంటల నుంచి కాలనీలలో పర్యటించి సమస్యలను ప్రజల ద్వారా తెలుసుకున్నారు.త్రాగునీరు, డ్రైనేజీ, రహదారులు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటుకు ప్రజలు జెడ్పిటిసి దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యల పరిష్కారం దిశగా సంబంధిత అధికారులను త్వరగా రితిన పూర్తి చేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు. నియోజవర్గంలో మిగిలిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను విప్ రేగా కృషితో, కోట్లాది రూపాయల నిధులు మంజూరు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నారన్నారు. వారి సహకారంతో అనేక గ్రామాలకు సిసి రోడ్లు బీటి రోడ్ల నిర్మాణం, కల్వర్టులు బ్రిడ్జిలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజల దగ్గరికి వెళ్లి వారితో ముచ్చటించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మగా అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా సహకారంతో పరిష్కరిస్తామని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్ని మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించి భవిష్యత్తు కాలంలో ఎలాంటి సమస్యలు లేకుండా సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా బి ఆర్ ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రజల అభివృద్ధి కోసమే నిరంతరం పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని అన్నారు. గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని మిషన్ భగీరథ ద్వారా తాగునీరు ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతుబంధు,రైతు బీమా లాంటి పథకాలు అమలు, భారతదేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సారపాక బి ఆర్ ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు, నియోజకవర్గ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణచందర్,లక్ష్మీ చైతన్య రెడ్డి, భూక్య చిరంజీవి, పార్టీ నాయకులు బెజ్జంకి కనకాచారి, చుక్కపల్లి బాలాజీ, మాజీ ఎంపీటీసీ వెంకటరమణ, చట్టి ఆంజనేయులు, బిట్రా సాయిబాబా, పలువురు అధికారులు,స్థానిక ప్రజాప్రతి నిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలందరికీ నాగుల చవితి శుభాకాంక్షలు

**(ఖమ్మం-విజయం న్యూస్):** నాగుల చవితి పర్వదినాన్ని పురస్క రించుకుని రాష్ట్ర ప్రజలకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

భారతీయ సనాతన సంప్రదా యాల్లో జంతు పూజ ఒకటని ఈశ్వరాంశ ప్రతి ప్రాణిలోనూ వ్యాపించి ఉన్నదనేది ఉపనిషత్ ప్రబోధమని ప్రకృతి పరిరక్షణకు తోడ్పడేదే ఈ సద్భావన అన్నారు. వేదంలో నాగ పూజ కనిపించ కున్నా సంహితల్లో, బ్రాహ్మణాల్లో ఆ ప్రసక్తి వస్తుందన్నారు. రాయి, రప్ప, చెట్టు, పుట్టనేగాక అనేక జీవరాశులను దైవంగా భావించి ఆరాధించడం హైందవ సంస్కృతిలో భాగం అని ప్రకృతిని దైవంగా భావించే మనం ప్రకృతిలో మమేకమై జడ, జీవపదార్థాలను సైతం దైవంగానే భావిస్తామని ఇది భారతీయ సంస్కృతి గొప్ప విశిష్టత అన్నారు. రాష్ట్ర ప్రజలకు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు అందించాలని నాగదేవతను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రార్థించారు.






## ఘనంగా పొంగులేటి శ్రీనన్న జన్మదిన వేడుకలు

**ఏన్కూరు, అక్టోబర్ 28(విజయం న్యూస్):** ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం పొంగులేటి శ్రీనన్న యూత్ అధ్యక్షుడు భూక్య వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. తొలుత హిమాంనగర్ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అక్కడ నుంచి భారీ ర్యాలీగా ఏన్కూరు చేరుకున్నారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల సహాయార్థం రక్తదాన శిబిరం



ఏర్పాటు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పిల్లలకు స్వీట్లు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెరాస పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గిద్దగిరి సత్యనారాయణ, యూత్ అధ్యక్షుడు షేక్ బాజీ, మైనారిటీ మండల అధ్యక్షుడు షేక్ చాంద్ పాషా, గార్లఒడ్డు సర్పంచ్ భూక్య కాంతి బాలాజీ, ఉప సర్పంచ్ పఠాన్ మజీద్ ఖాన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జెర్రిపోతుల సుందర్ రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఈవూరి సైదులు, కుశిన్ని రోషయ్య, సుధాకర్, ధర్మా నాయక్, భూక్య రామా, ప్రసాద్, కట్టా సత్యనారాయణ, భూక్య చందులాల్, సీతారాములు, ఉయ్యాల పుల్లయ్య, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు పొట్లంపల్లి శ్రీనివాస్, సోందు, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు పోన్నెబోయిన బేబి, అభిమానులు పాల్గొన్నారు.

# ఆగని నిర్మాణం..!

- ఏజెన్సీ చట్టానికి అక్రమార్కుల తూట్లు.
- అడ్డగోలుగా భారీ భవంతుల నిర్మాణం.
- లోపించిన అధికారుల పర్యవేక్షణ..
- పిర్యాదులపై నామమాత్రపు నోటీసులు జారీ..?
- పంచాయతీ పర్మిషన్ రాకుండానే యథేచ్ఛగా సాగుతున్న పనులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు..? వాటాలు అందాయా..?



నిబంధనలు మాకు వర్తించవు..!



ఏజన్సీలో... బినామీల దందా..?



**బూర్గంపహాడ్ అక్టోబర్ 28 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబూర్గంపహాడ్ మండలం సారపాకలో అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణం జోరుగా కొనసాగుతుంది. ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్నారు. అధికారులు నోటీసులు జారీ చేసి హెచ్చరించినా బిల్డర్ అవేమి పట్టనట్లు అధికారుల మాటలు భేకాథర్ చేస్తూ బిల్డింగ్ నిర్మాణ పనులు యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. పర్మిషన్ ఇవ్వకుండా నిర్మాణ పనులు జరుగుతున్నా కూడా అధికారులు ఎవరు అటువైపు కన్నెత్తి కూడా చూడకుండా ఉండడంపై సర్వత్ర ఆనమానాలు రేకెత్తుతున్నాయి.

పంచాయతీ నుంచి పర్మిషన్ లేకుండా ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టవద్దని సదరు బిల్డింగ్ యాజమాన్యానికి నోటీసు జారీ చేసినప్పటికీ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో సంభందిత అధికారుల తీరు పై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. అధికారులు ఇక్కడ పత్రిక లలో వచ్చిన కథనాలకు తూ..తూ... మంత్రంగా నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారని, నిర్మాణ పనులు జరుగుతున్నప్పటికీ కనీసం అటువైపు కూడా చూడడం లేదని, వారి పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటీ అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని బిల్డింగ్ నిర్మాణ పనులు ఆపాలని పలువురు కోరుతున్నారు.

## ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదు

విజయం పత్రికలో ప్రచురితమైన వరుస వార్త కథనాలకు స్పందించిన సారపాక ఈవో మహేష్ సదరు బిల్డింగ్ యజమానికి పంచాయతీ పరిమిషన్ వచ్చేవరకు నిర్మాణ పనులు ఆపవేయాలని నోటీసులు జారీ చేసినా కూడా వారి ఆదేశాలను బేఖాతరు చేస్తూ నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారు. ఇట్టి విషయంపై సారపాక పంచాయతీ ఈవో మహేష్ ను ""విజయం ""రిపోర్టర్ వివరణ కోరగా తాము రెండుసార్లు నోటీసులు ఇచ్చామని, నోటీసుకు స్పందించిన యజమాని పర్మిషన్ కు దరఖాస్తు చేసుకున్నాడని, ఇప్పటికి పంచాయతీ నుంచి ఎటువంటి పర్మిషన్ జారీ చేయలేదని సారపాక ఈవో మహేష్ తెలిపారు.



- సారపాక ఈవో మహేష్

## ప్రజల అభిమానమే పొంగిలేటికి పదవి.

- టిఆర్ఎస్ నాయకులు మట్టా దయానంద్, మువ్వా విజయబాబు.
- గోపిశెట్టి ఆధ్వర్యంలో ఘనంగా పొంగిలేటి జన్మదిన వేడుకలు.

**తల్లాడ అక్టోబర్ 28 విజయం న్యూస్:** ఖమ్మం మాజీ ఎంపీ పొంగిలేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు రెండు రాష్ట్రాల ప్రజలకు పొంగులేటి అంటే తెలియని వారు ఉండరని, ఏ పదవి లేకపోయినా ఆయనకు ప్రజలే పదవని టిఆర్ఎస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయబాబు అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా తల్లాడలో ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిరంతరం ప్రజల



మధ్య ఉంటూ వారి బాగోగులు తెలుసుకుంటున్న జనహృదయ నేత శ్రీనివాస రెడ్డి అన్నారు. శుభమైన, అశుభ కార్యక్రమాలేమైనా పేద, ధనిక అనే భేదం లేకుండా అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ నిత్యం ప్రజల్లో శీనన్నా ఉంటున్నారన్నారు. చర్ల నుండి ఎర్రుపాలెం వరకు నిత్యం ప్రజల మధ్య ఉంటూ అనేక మందికి నేనున్నానని భరోసా కల్పిస్తున్నారన్నారు. అలాంటి మహానుభావుడు మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

పొంగులేటి జన్మదిన వేడుకల్లో భాగంగా కార్యక్రమానికి హాజరైన నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 1000 మందికిపైగా బిర్యానీ ప్యాకెట్లను పంపిణీ చేశారు. తొలుత టపాసులతో ప్రాంగణం దద్దరిల్లింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సరికొండ లక్ష్మీ పద్మావతి, తల్లాడ సర్పంచ్ పోట్టేటి సంధ్యారాణి, టిఆర్ఎస్ నాయకులు యరమల వెంకటేశ్వరరెడ్డి, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, జవ్వాజి సుబ్బారావు, బాజోజు శేషభూషణం, ధారా శ్రీనివాసరావు, అనుమోలు సర్వేశ్వరరావు, దుండేటి కేశవరెడ్డి, తూము వెంకటనారాయణ, గణేశుల రవి, సిరిపురపు శ్రీనివాసరావు, వేమిశెట్టి నాగన్న, సర్పంచులు ఆదూరి దాసురావు, బండారు ఏడుకొండలు, గొడుగునూరి లక్ష్మారెడ్డి, కేతేపల్లి భాస్కర్ రావు, దగ్గులా భద్రారెడ్డి, నరాల గోపాల రెడ్డి, సరికొండ హరీష్ రాజు, దగ్గుల కాంతారెడ్డి, బానోతు నరసింహారావు, పొట్టెటి బ్రహ్మారెడ్డి, సరికొండ అప్పలరాజు, పొన్నం కృష్ణయ్య, గోపాలరావు, రామకృష్ణ, శీలం రాఘవ రెడ్డి, శీనన్న అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జనహృదయనేత పొంగులేటి జన్మదిన వేడుకలు

- మేకల మల్లిబాబు యాదవ్

**కామేపల్లి అక్టోబర్ 28 (విజయం న్యూస్):** మాజీ ఎంపీ, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం కామేపల్లి మండలం పెండితాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ప్రజల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ప్రతి పేదోడి కష్టంలో అండగా నిలుస్తూ, మంచి మనసుతో వారి కష్టాలను తీరుస్తూ, నిజమైన ప్రజానాయకుడిగా, ప్రజల



మనసును గెలిచిన జనహృదయనేతగా, ప్రజల గుండెల్లో నిలిచిపోయిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు కీసర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ధరావత్ లాలు వార్డ్ మెంబర్ లక్ష్మ,మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు , ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య, నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ పి ఎస్ ఆర్ యువత నాయకులు మేకల లక్ష్మీనారాయణ,బండి ఉపేందర్, నాగరాజు, అరి పిన్ని అశోక్, దేరంగుల తిరుపయ్య,చింతల వెంకటేశ్వర్లు, గుగులోత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.





## మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం

- "కిమ్స్ కన్వీనర్ చావ శివరామకృష్ణ"

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 28 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జన్మదిన వేడుకలు ఘనంగా



నిర్వహించారు ఈ సందర్భంగా ముందుగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు అనంతరం పొంగులేటి జన్మదిన వేడుకల సదర్భంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గల రైతు వేదిక వద్ద తెరాసా రాష్ట మహిళా నాయకురాలు స్వర్ణ కుమారి మొక్కను నాటి శ్రీనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆయురారోగ్యాలతో ఉంటూ తెలంగాణ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండలని కోరారు ఉచిత వైద్య శిబిరాలను మండల పరిసర ప్రాంత ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేయుటకై పొంగులేటి స్వరాజ్యం, రాఘవరెడ్డి, చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ వారిచే మండల రైతుబంధు సమన్వయ కన్వీనర్ చావా శివరామకృష్ణ, పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు కిమ్స్ హాస్పిటల్ వైద్యులచే గుండె, రక్తనాళాల సమస్యలు,చాతి, శ్వాససమస్యలు, జనరల్ లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు చేశారు పాలేరు మండల పరిసరాల ప్రజల ఆరోగ్య పరిస్థితులను వైద్యులు తెలుసుకొని అన్ని రకాల టెస్ట్ లను కావాల్సిన మందులను (పి ఎస్ ఆర్) ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితం గా పంపిణి చేశారు

ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు బీరోలు సొసైటీ చైర్మన్ రామసాహయం నరేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, మండల పరిషత్ కోఆప్షన్. సభ్యులు నైపుద్దీన్, ఎంపీటీసీల జిల్లా అధ్యక్షులు అంబేద్కర్, జాల కిరణ్, తెరాస నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.









## అధ్వాన స్థితిలో అంగన్ వాడి కేంద్రం

**ఏన్కూరు, అక్టోబర్ 28(విజయం న్యూస్):** మండల పరిధిలోని టిఎల్ పేట ప్రాథమిక పాఠశాలలోని అంగన్ వాడి కేంద్రాలు అధ్వాన స్థితిలో ఉన్నాయి. ఈ కేంద్రాలకు 30 మంది చిన్నారులు వస్తున్నారు. వీరికి కావాల్సిన ఆట వస్తువులు, చార్ట్ లు ఉన్నాయి. కానీ వీరు చదువుకునే భవనం మాత్రం సరిగా లేదు. కిటికీలు తలుపులు దెబ్బతిన్నాయి. వంట గదిలో పందికొక్కులు, ఎలుకలు మట్టితోడు తున్నాయి. ఫ్లోరింగ్ సరిగా లేదు. గత కొన్ని రోజులు క్రితమే అంగం వాడి కేంద్రానికి కరెంట్ సౌకర్యం ఏర్పాటు చేశారు. చిన్నారులు ఎక్కువ సంఖ్యలో వస్తున్నప్పటికీ భవన వసతులు సరిగా లేవు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన మరమ్మత్తులు నిర్వహించాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



## మునుగోడులో విస్తృతంగా ప్రచారం "రాయల నాగేశ్వరరావు"

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 28 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా నాయకులతో కలిసి మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి శ్రవంతి, విజయాన్ని ఆకాంక్షిస్తూ మునుగోడు మండలం కొరిటికల్ గ్రామంలో మునుగోడు క్లస్టర్ ఇంచార్జ్ టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు స్థానిక ప్రజలు,బూత్ ఇంచార్జ్ లతో కలిసి ఈవీఎం మిషన్ వరుస 4 పై ఓట్ వేయలని విస్తృతంగా ప్రచారం సాగించారు ఈ కార్యక్రమం లో టిపిసిసి సభ్యులు భద్రాచలం కొరిటికల్ బూత్ ఇంఛార్జి నల్లపు దుర్గాప్రసాద్, ఖమ్మం రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కళ్ళం వెంకటరెడ్డి, తిరుమలయపాలెం మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, కూసుమంచి మండలం కాంగ్రెస్ నాయకులు మంకెన వాసు, తనగంపాడు సర్పంచ్ కేతినెని వేణు, ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు జి.మోహన్, బచ్చోడు గ్రామ కాంగ్రెస్ నాయకులు రమణ, యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తుల రమేష్, నాగుల్ మీరా, అజ్మీర మోహన్, కోరిటికల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నామ క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- పాల్గొన్న ఎంపీపీ మాలోత్ శకుంతల

**కారేపల్లి అక్టోబర్28 (విజయం న్యూస్):** అనారోగ్యంతో చికిత్స నిర్వహించుకుని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సింగరేణి మండలానికి చెందిన నలుగురు బాధితులకు శుక్రవారం ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. సింగరేణి మండల ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ బాధితులకు ఆర్థిక భరోసా




కల్పించేందుకు వైరా శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎప్పటికప్పుడు త్వరితగతిన అందే విధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. సింగరేణి మండలం దరఖాస్తులు వచ్చిన వెంటనే త్వరితగతిన లబ్ధిదారులకు చెక్కులు అందే విధంగా నామ నాగేశ్వరరావు కృషి చేస్తున్నారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కారేపల్లి మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, సీనియర్ నాయకులు బత్తుల శ్రీనివాసరావు, సర్పంచ్ మాలోత్ కిషోర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు, నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు,
నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక
ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో
పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు
అసక్తి గల వారు సంప్రదించగలరు.
ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి,
జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి,
పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట,
భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్,
దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం,
ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.